**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.14.09.2018.**

# <u>డబ్బులు ఇవ్వలేదని గాయపరిచిన ఆటో డ్రైవర్‌కు జైలు శిక్ష మరియు జరిమానా</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం నెం.590/2014 సెక్షన్ 324 ఐ.పి.సి.** కేసులో నిందితుడైన ఇబ్రహీంపట్నం, కొండపల్లికి చెందిన జగన్నాథం అజై బాబు(27)పై ది.14.09.2018న ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం రుజువైనందున నిందితుడుకి 4 నెలలు జైలు శిక్ష మరియు రూ.200/-ల జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ఇబ్రహీంపట్నం, కొండపల్లి, గీతామందిరం రోడ్డుకు చెందిన పసుపులేటి సీతారమయ్య(26), ది.28.11.2014వ తేది రాత్రి 11.30 గంటల సమయంలో కొండపల్లి బార్ అండ్ రెస్టారెండ్ వద్ద కొంచెమ్ మందు త్రాగి నడుచుకుంటూ వస్తుండగా మార్గ మధ్యలో పై నిందితుడు ఆటో ఎక్కమనగా తెలిసిన అతను అని ఎక్కగా, కొంత దూరం వెళ్ళిన తరువాత పై నిందితుడు తన దగ్గర ఎంత డబ్బులు ఉన్నాయి అనగా తన దగ్గర డబ్బులు లేవని అన్నందుకు తనను ఆటో దిగమనగా సీతారమయ్య ఆటోను దిగి నడుచుకుంటూ వెళ్ళుతుండగా వెనుక వైపునుండి పై నిందితుడు రాయితో తనపైన కొట్టినట్లు ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా రాయితో తనను కొట్టి గాయ పరిచిన నిందితుడు జగన్నాథం అజై బాబు(27) ది.30.04.2015న అతన్ని అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ప్రాసిక్యూషన్ తరపున ఏపిపి కుమారి వై.సత్యవేణి గారు వాదనలు వినిపించగా, నిందితుడైన జగన్నాథం అజై బాబు(27)పై నేరం రుజువు కావడంతో ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ జడ్జి శ్రీ జి.భూపాల్ రెడ్డి గారు ది.14.9.18న నిందితుడికి 4 నెలలు జైలు శిక్ష మరియు రూ.200/-ల జరిమాని విధిస్తూ తీర్పు నివ్వడం జరిగింది.

---xx---